బలహీనవర్గాల  కాలనీల్లో నిర్మించే ఆలయాలకు రూ.10 లక్షల వరకు నో మ్యాచింగ్ కంట్రిబ్యూషన్

ధూప దీప నైవేద్య పథకానికి  కు రూ.27 కోట్లు మంజూరు

ఆలయాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్న మంత్రి

165 ఆలయాల నిర్మాణాలకు రూ.50 కోట్లకు సీజీఎఫ్ కమిటీ ఆమోదం

వేద పాఠశాల నిర్వహణకు ఏడాదికి  రూ. కోటి ఇవ్వాలని ప్రతిపాదన

కామన్ గుడ్ ఫండ్ పై దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్, సెప్టెంబర్ 4:  బలహీనవర్గాల కాలనీల్లో నిర్మించే ఆలయాలకు రూ.10 లక్షల వరకు ఎలాంటి మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ లేకుండానే సీజీఎప్ నిధులు మంజూరు చేయనున్నట్లు గృహ నిర్మాణ,న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. సర్వ శ్రేయో నిధి (కామన్ గుడ్ ఫండ్-సీజీఎప్) మంత్రి ఇంద్రక రణ్ రెడ్డి సచివాలయంలోని ఆయన చాంబర్ లోమంగళవారం దేవాదాయ శాఖ అధికారులు, సీజీఎఫ్ కమిటీ స భ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.. కామన్ గుడ్ ఫండ్ ద్వారా చేపట్టిన పనులను  మరింత వేగంగా  పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులకు కామన్ గుడ్ ఫండ్ పనులు అప్పగించిన చోట వారితో సమన్వయం చేసుకుంటూ సకాలంలో పనులు పూర్తయ్యేలా చూడాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు.
165 నూతన ఆలయాల నిర్మాణానికి రూ.50  కోట్లు మంజూరు చేసేందుకు కామన్ గుడ్ ఫండ్ కమిటీ ఆమోదం తెలిపిందని వివరించారు.ధూప దీప నైవేద్య పథకం ద్వారా అర్చకులకు గౌరవ వేతనం చెల్లించేందుకు రూ.27 కోట్లను సీజీఎఫ్ కమిటీ మంజూరు చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా వేదపాఠశాల నిర్వహణకు ఏడాదికి కోటి రూపాయాలు కేటాయించాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యద ర్శి శివశంకర్, సీజీఎఫ్ కమిటీ సభ్యులు గుంటి జగదీశ్వర్, నర్సింహమూర్తి, దేవాదాయ శాఖ అడిషనల్ కమిషన ర్ శ్రీనివాస రావు, జాయింట్ కమిషనర్ కృష్ణవేణి, వేములవాడ ఈవో దూస రాజేశ్వర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.